కార్నర్ మీటింగ్‌ను విజయవంతం చేయాలి

- జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య

మాట్లాడుతున్న జెడ్పీవైస్ చైర్మన్ యాదయ్య

జడ్చర్ల టౌన్, ఏప్రిల్ 24 : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 26వ తేదీన జిల్లా కేంద్రంలోని క్లాక్‌టవర్ వద్ద నిర్వహించనున్న గులాబీ బాస్ కేసీఆర్ కార్నర్ మీటింగ్‌ను విజయవంతం చేయాలని జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య పిలుపునిచ్చారు. బుధవారం జడ్చర్ల మండలం పెద్దఆదిరాల, ఎక్వాయ్‌పల్లి, చిన్నఆదిరాల, కొండేడు, రామస్వామిగుట్ట, కొల్లోనిమార్లుతండా, వాయిల్ గడ్డతండాకు చెందిన బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీవైస్ చైర్మన్ మాట్లాడారు. కేసీఆర్ పర్యటన నేపథ్యంలో అన్ని గ్రామాల నుంచి కార్యకర్తలను తరలిరావాలని కోరారు. కేసీఆర్ కార్నర్ మీటింగ్ విజయవంతం చేసేందుకు తీసుకోవాల్సిన అంశాలను గురించి నాయకులకు సూచించారు. సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘుపతిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు శంకర్‌నాయక్, ఇంతియాజ్, పర్శనాయక్, శ్రీశైలం, తిరుపతయ్య, బాలునాయక్, తిరుపతిరెడ్డి, జంగయ్య, రమేశ్, జి.బాలస్వామి పాల్గొన్నారు.

తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి

- నారాయణపేట ఎస్పీ యోగేశ్‌గౌతమ్

నారాయణపేట, ఏప్రిల్ 24 : వేసవి సెలవుల కారణంగా పిల్లలు, యువకులు ఈత నేర్చుకునేందుకు జలాశయాల వద్దకు వెళ్తుంటారని, ప్రమాదాలు జరుగకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ అన్నారు. బుధవారం ఎస్పీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈత రాని వారు బావులు, చెరువుల వద్దకు ఒంటరిగా వెళ్లరాదన్నారు. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో గ్రామ అధికారులతో కలిసి జలాశయాల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేసి ఎటువంటి ప్రమాదాలు, ప్రాణనష్టం జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశించారు.

ఓట్ల కోసం దేవుళ్లపై రాజకీయాలా?

మాట్లాడుతున్న డీకే అరుణ

మహబూబ్‌నగర్ అర్బన్, ఏప్రిల్ 24 : ఓట్ల కోసం దేవుళ్లపైన ఒట్టు పెడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నీచ రాజకీయాలు చేస్తున్నారని బీజేపీ పాలమూరు పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణ మండిపడ్డారు. జిల్లా కేంద్రంలోని ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజలను మరోమారు మోసం చేసేందుకు దేవుళ్లపై ఒట్టు పెడుతున్నారన్నారు. డిసెంబర్‌లోనే రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పుడు ఓట్ల కోసం ఆగస్టులో చేస్తామని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారని మండిపడ్డారు. రూ.4వేల పింఛన్, మహిళలకు రూ.2,500, నిరుద్యోగ భృతి, రైతులకు పంట బోనస్ ఇందులో ఏ ఒక్కటైనా అమలు చేశారా అని ప్రశ్నించారు. పరిపాలన చేతగాక వ్యక్తిగత విమర్శలతో కాలం వెళ్లదీస్తున్నారని ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో 14 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరికి మంత్రి పదవి ఇస్తానంటున్నాడని, ఓట్ల కోసం బీసీలు గుర్తుకొచ్చారా అంటూ ప్రశ్నించారు.

రేవంత్‌రెడ్డి తలకిందులుగా తపస్సు చేసినా బీజేపీ విజయాన్ని ఆపలేరన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు యాదయ్య, సతీశ్‌కుమార్ పాల్గొన్నారు.

నేటి నుంచి ఓపెన్ ఇంటర్, పది పరీక్షలు

పేటలో పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఈవో ఘని

నారాయణపేట రూరల్, ఏప్రిల్ 24 : ఓపెన్ ఇంటర్, ఎస్సెస్సీ పరీక్షలు గురువారం నుంచి ప్రారంభమవుతున్నట్లు డీఈవో అబ్దుల్‌ఘని, టాస్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం పరీక్షా కేంద్రాలను వారు పరిశీలించారు. పదో తరగతికి 649 మంది, ఇంటర్‌లో 1,179 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. 8మంది సీఎస్‌లు, 8మంది డీవోలు, 109మంది ఇన్విజిలేటర్లను నియమించడం జరిగిందన్నారు. అలాగే ఫ్లయింగ్ స్క్వాడ్, 8మంది సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునవి ఏమనగా, Narayanpet Village కి చెందిన Kadavath Ambrya Nayak S/o Hanma Nayak, age 55 years, Occ: Business, R/o H.No.1-8-250, BC Colony, Narayanpet Vil. & Mndl, Narayanpet Dist. **Applicant / Borrower,** Smt. Viju Bai W/o Kadavath Ambrya Nayak, age 50 years, Occ: Business, R/o H.No.1-8-250, BC Colony, Narayanpet Vil & Mandal, Narayanpet Dist., **Co-Borrowers/ Prop.Holders** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇల్లీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇల్లీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రసుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇల్లీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY:
Residential plot bearing No.181 admeasuring 133.33 Sq.Yrds., out of Sy.No.483 & 484, ward No.1 block No.7 situated at Pallabuzurgu Village Shivara of Narayanpet Mandal, Narayanpet Dist., Which is bounded as under : **East:** Plot No.180, **West:** Plot No.182, **North:** 30ft. wide road **South:** Plot No.177.
MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునవి ఏమనగా, Isrampalle Village కి చెందిన Yadaiah S/o Kathalappa, age 40 years, Occ: Business, R/o H.No.2-73, Isrampalle Village, Koukuntla, Devarakadra Mandal, Mahabubnagar Dist. **Applicant / Borrower,** Smt. Nageshwaramma W/o Yadaiah, age 35 years, Occ: Business, R/o H.No.2-73, Isrampalle Village, Koukuntla, Devarkadra Mandal, Mahabubnagar Dist... **Co-Borrowers/ Prop.Holders** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇల్లీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇల్లీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రసుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇల్లీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY:
Residential plot bearing No.11 (part) admeasuring 160 Sq.Yrds., out of Sy.No. 14, block No.4 situated at Bhoothpur Village Shivara of Bhoothpur Mandal, Mahabubnagar Dsit., Which is bounded as under : **East:** Land of Kishan, **West:** 14 ft. wide road, **North:** Remaining part of Plot No.11, **South:** Plot No.10.
MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునవి ఏమనగా, Nagaram Village కి చెందిన E. Shiva S/o E. Beerappa, age 24 years, Occ: Business, R/o Nagaram Village, Devarkadra Mandal, Mahabubnagar Dist. **Applicant / Borrower,** Smt. E. Chennamma W/o E. Beerappa, age 42 years, Occ: Housewife, R/o Nagaram Village, devarkadra Mandal, Mahabubnagar Dist.., **Co-Borrowers/ Prop.Holders** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇల్లీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇల్లీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రసుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇల్లీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY:
Residential plot bearing No.135 admeasuring 150 Sq.Yrds, out of Sy. No.574, block No.12 situated at Devarkadra Village Shivara of Devarkadra Mandal, Mahabubnagar Dist. Which is bounded as under : **East:** Plot No.145, **West:** 30 ft. wide road, **North:** Plot No.136, **South:** Plot No.134.
MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

మక్తల్‌లో..

మక్తల్ టౌన్, ఏప్రిల్ 24 : సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పదో తరగతి, ఇంటర్ పరీక్షలు గురువారం నుంచి ప్రారంభమవుతాయని మక్తల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోఆర్డినేటర్, జీహెచ్ఎం అనిల్‌గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులు నారాయణపేటలోని పరీక్షా కేంద్రానికి 25వ తేదీ ఉదయం 8గంటల వరకు చేరుకోవాలని సూచించారు.

నిబంధనల ప్రకారం ఉచిత ఇసుక

- అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు
- అదనపు కలెక్టర్ మోహన్‌రావు

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మోహన్‌రావు

మహబూబ్‌నగర్ అర్బన్, ఏప్రిల్ 24 : బలహీన వర్గాల గృహ నిర్మాణాలకు ప్రభుత్వం ఉచిత ఇసుక మార్గదర్శకాలు జారీ చేసి నిబంధనలను అమలు చేయాలని అదనపు రెవెన్యూ కలెక్టర్ మోహన్‌రావు ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని రెవెన్యూ చాంబర్‌లో ఇసుకపై కమిటీ సమావేశం నిర్వహించారు. ఇందుకు తాసీల్దార్, గనులు, భూగర్భ జలవనరులశాఖ, రవాణా, పోలీస్ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలహీన వర్గాలు ఇల్లు నిర్మించుకునేందుకు గృహ నిర్మాణ పథకం ద్వారా ఉచిత ఇసుకకు అనుమతి ఇస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నోటిపై చేసిన మూసాపేట్, జడ్చర్ల, అడ్డాకల్, సీసీకుంట, కోయిల్‌కొండ మండలంలోని సమీప గ్రామాల వాగు నుంచి తీసుకెళ్లేవారు ఇసుక కమిటీ నిర్ధేశించిన ప్రకారం చెల్లించాలన్నారు. ఇసుక తరలించేందుకు ఎడ్ల బండి, ట్రాక్టర్లను ఉపయోగించాలని, ముందుగా తాసీల్దార్ వద్ద నమోదు చేయించాలని సూచించారు. అక్రమంగా తరలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పంచాయతీ కార్యదర్శులు ఇసుక లోడింగ్, రవాణా అంశాలను రికార్డులో నమోదు చేయాలన్నారు. సమావేశంలో గనులు, భూగర్భ శాఖ అధికారి సంజయ్‌కుమార్, జలవనరుల శాఖ డీడీ రాజేంద్రకుమార్, ఆర్డీవో నవీన్, డీపీవో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సమాజసేవే లయన్స్‌క్లబ్ ధ్యేయం

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 24 : సమాజ సేవ చేయడమే లయన్స్‌క్లబ్ ధ్యేయమని క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ హరి నారాయణ భట్టడ్ అన్నారు. లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యుడు సత్యనారాయణ మనుమడు సాయి రిత్విక్ జన్మదినం సందర్భంగా బుధవారం పట్టణంలోని ప్రభుత్వ జనరల్ దవాఖానలో పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వెంకటయ్య, జనార్దన్, జగన్మోహన్‌రెడ్డి, సదానంద్ చారి, కృష్ణమూర్తి, బాలాజీ ఎక్బోటే, మల్లికార్జున్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

మహ్మదాబాద్, ఏప్రిల్ 24 : చికిత్స పొందుతూ మహిళ మృతిచెందిన ఘటన మండలంలోని జూలపల్లిలో చోటుచేసుకున్నది. ఎస్సై శేఖర్‌రెడ్డి కథనం ప్రకారం.. మండలంలోని జూలపల్లికి చెందిన రవి భార్య మంజులతో తరుచూ గొడవ పడుతుండేవాడు. మంజుల బంగారు ఆభరణాలు భర్త కుదువపెట్టడంతో ఈ నెల 18న ఇద్దరి మధ్య గొడవ జరిగింది. దీంతో రవి భార్యను కొట్టడంతో స్పృహతప్పి కిందపడిపోయింది. వెంటనే కుటుంబ సభ్యులు చికిత్స కోసం దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందింది. మృతురాలి తండ్రి బసప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు సెలవులు ప్రకటించాలి

మరికల్, ఏప్రిల్ 24 : ఈ ఏడాది వేసవి నేపథ్యంలో అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా అంగన్‌వాడీ కేంద్రాలకు సెలవులు ప్రకటించాలని యువక మండలి అధ్యక్షుడు రవికిరణ్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎండలు అధికంగా ఉండడంతో చిన్నారులు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని సెలవులు ఇవ్వాలన్నారు.

ప్రతిభకు నిలయంగా ప్రభుత్వ పాఠశాలలు

ఊట్కూర్, ఏప్రిల్ 24 : విద్యార్థుల ప్రతిభకు నిలయాలుగా ప్రభుత్వ బడులు నిలుస్తాయని జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్‌ఘని అన్నారు. మంగళవారం రాత్రి చిన్నపొర్ల జెడ్పీ ఉన్నత పాఠశాల వార్షికోత్సవానికి హాజరై మాట్లాడారు. విద్యార్థులు దేశభక్తి నృత్యాలు, సామాజిక నాటికలతో చూపరులను అలరించారు. కార్యక్రమంలో హెచ్ఎం సత్యనారాయణ, ఏఎంవో విద్యాసాగర్, సెక్టోరియల్ అధికారి నాగార్జునరెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ భీమమ్మ, తపస్ జిల్లా అధ్యక్షుడు శేర్ కృష్ణారెడ్డి, కార్యదర్శి నర్సింహ పాల్గొన్నారు.

గురులోక మసండ్‌కు ఎంపీ పూజలు

బావాజీని దర్శించుకున్న ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

మద్దూర్ (కొత్తపల్లి), ఏప్రిల్ 24 : కొత్తపల్లి మండలంలోని తిమ్మారెడ్డిపల్లిలో ప్రసిద్ధిగాంచిన గురులోక మసండ్(బావాజీ)ను బీఆర్ఎస్ మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి బుధవారం దర్శించుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర స్పోర్ట్స్‌అథారిటీ మాజీ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకో..

- ముఖ్యమంత్రికి పోస్టుకార్డులు రాసిన రైతులు

సీఎంకు రాసిన పోస్టుకార్డులను చూపుతున్న పెద్దఆదిరాల గ్రామ రైతులు

జడ్చర్ల టౌన్, ఏప్రిల్ 24 : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. రైతులకు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలంటూ సీఎంకు మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం పెద్ద ఆదిరాల గ్రామ రైతులు పోస్టుకార్డులు రాశారు. ప్రతి రైతుకూ రూ.2 లక్షల రుణ మాఫీ, క్వింటాకు ధర రూ.500 బోనస్, ఎకరాకూ పెంచిన రైతుబంధుతోపాటు కౌలు రైతులకు ఇస్తానన్న రూ.15 వేలు, 200 యూనిట్లు ఉచిత కరెంట్ పథకాలను అమలు చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. హామీలు ఇస్తున్నా.. స్కీంలు అమలు చేయకపోవడంతో పోస్టుకార్డులు రాసినట్లు రైతులు కుర్వ బీరయ్య, దానం చెన్నయ్య, మాల నర్సింహ, పర్శనాయక్, బాలయ్య, కుర్వ చంద్రయ్య, మల్లయ్య తెలిపారు. ఈ కార్డులను బుధవారం పోస్టుమెన్‌కు అందజేశారు. తాము పంపించే ఉత్తరాల తోనైనా రైతులకు మేలు జరిగితే బాగుండని వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

చెక్‌పోస్టు వద్ద నగదు పట్టివేత

రాజాపూర్, ఏప్రిల్ 24 : మండలంలోని రంగారెడ్డిగూడ జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద వాహన తనిఖీల్లో బుధవారం నగదు పట్టుబడినట్లు ఎస్సై రవి తెలిపారు. హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిత్తూరు వెళ్తున్న ధనుంజయ్ డీసీఎం వాహనంలో రూ.77,800 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ డబ్బులకు ఎలాంటి రసీదులు లేకపోవడంతో సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.

ఉచిత కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

కోచింగ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న న్యాయవాది బెక్కం జనార్దన్

పాలమూరు, ఏప్రిల్ 24 : జిల్లా కేంద్రంలోని నవ భారతి విద్యాలయంలో బీసీ మేధావుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం పదో తరగతి విద్యార్థులకు ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్‌ను సంఘం గౌరవ సలహాదారు బెక్కం జనార్దన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ఎంతో పేదలు చదువుకోవాలని తపన ఉన్నా వారికి సరైన ఆర్థిక పరిస్థితులు లేక ఉన్నత విద్యకు దూరమవుతున్నారన్నారు. ఉచితంగా పాలిటెక్నిక్ కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీసీ మేధావుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, నాయకులు సత్యనారాయణ, రవికుమార్ పాల్గొన్నారు.

వివక్ష, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుదాం

నినాదాలు చేస్తున్న మహిళలు

ఊట్కూర్, ఏప్రిల్ 24 : మహిళలు లింగ వివక్ష, శ్రమ దోపిడీకి గురవుతున్నారని పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు శారద, సీపీఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర నాయకుడు కృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని బిజ్వారం శ్రామిక భవనంలో పీవోడబ్ల్యూ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాంఘిక దురాచారాలు, మతం మనువాదం, సనాతన ధర్మం, మహిళలను అణిచివేస్తుందన్నారు. సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా గురజాడ అప్పారావు, రాజా రామ్మోహన్‌రావు వంటి సంఘ సంస్కర్తలు తమ పోరాటాలతో ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు కృషి చేసిన విషయాలను గుర్తు చేశారు. బేటీ బచావో బేటీ పడావో, నిర్భర భారత్, వికసిత భారత్, అచ్చేదిన్ అనే ప్రధాని మోదీ నినాదాలు దేశంలో పేదరికం నుంచి దూరం చేయలేకపోయాయని తెలిపారు. సమాజ మార్పు, హక్కుల సాధన కోసం మహిళలు చైతన్యవంతంగా ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు ఎల్లమ్మ, శివలీల, పద్మమ్మ, గాయత్రి, లక్ష్మి, నాయకులు సలీమ్, సిద్ధు, గోవర్ధన్ రెడ్డి, రాము పాల్గొన్నారు.

పీయూలో ప్రాంగణ ఎంపికలు

- 52 మంది విద్యార్థులు హాజరు

పాలమూరు, ఏప్రిల్ 24 : పాలమూరు విశ్వవిద్యాలయంలో బుధవారం ప్లేస్మెంట్‌సెల్ ఆధ్వర్యంలో అన్నపూర్ల ఫైనాన్స్ సంస్థ వారు అసిస్టెంట్ మేనేజర్ల నియామకానికి ఎంపికలు చేపట్టారు. ముఖ్య అతిథిగా పీజీ ప్రిన్సిపాల్ చంద్రకిరణ్ హాజరై మాట్లాడారు. సాధన, ఆత్మస్థైర్యం, నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు ప్రాంగ ణ ఎంపికలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. ఎంపికలకు 52 మంది హాజరయ్యారు.

పీయూలో ప్రాంగణ ఎంపికలకు హాజరైన విద్యార్థులు

నేడు బీఆర్ఎస్ సన్నాహక సమావేశం

- మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మాట్లాడుతున్న చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మక్తల్ టౌన్, ఏప్రిల్ 24 : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా గురువారం మక్తల్‌లో కార్యకర్తలతో సన్నాహక సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. బుధవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పాలమూరు పార్లమెంట్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి గెలుపు కోసం పట్టణంలోని రవి కన్వెన్షన్ హాల్‌లో గురువారం ఉదయం 10గంటలకు నాయకులు, కార్యకర్తలతో సన్నాహక సమావేశం ఉంటుందన్నారు. సమావేశానికి ఎంపీ మన్నె శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్యయాదవ్, రాజేందర్‌రెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి హాజరవుతారని చెప్పారు. మున్సిపాలిటీలోని 16వార్డుల కార్యకర్తలతోపాటు మండలంలోని కార్యకర్తలు సమావేశానికి హాజరుకావాలని కోరారు.

క్రీడలతో మానసికోల్లాసం

విద్యార్థికి బహుమతి అందజేస్తున్న మున్సిపల్ కమిషనర్ బోగేశ్వర్లు

మక్తల్ టౌన్, ఏప్రిల్ 24 : క్రీడలతో ఆరోగ్యంతోపాటు మానసికోల్లాసం పెంపొందుతుందని మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు అన్నారు. జాతీయ స్కిప్పింగ్ డేను పురస్కరించుకొని బుధవారం మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్‌లో ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్కిప్పింగ్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రిటైర్డ్ పీఈటీ గోపాలం సొంత ఖర్చులతో విద్యార్థులకు పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. చదువుతోపాటు క్రీడలు కూడా విద్యార్థులకు ముఖ్యమన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు శ్రీనివాసులు, రమేశ్, దామోదర్, అమ్రేష్ పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే

మక్తల్ టౌన్, ఏప్రిల్ 24 : రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తన సొంత వాహనంలో దవాఖానకు తరలించి మానవత్వం చాటుకున్నారు. బుధవారం మక్తల్ మండలం ఉప్పరపల్లి స్టేజీ వద్ద ఆటో బోల్తాపడగా, మాధవరంలో శుభకార్యానికి వెళ్తున్న ఎమ్మెల్యే శ్రీహరి గాయపడిన వారిని చూసి తన వాహనంలో దవాఖానకు తరలించారు.

స్వేచ్ఛగా ఓటును వినియోగించుకోవాలి

పాలమూరు, ఏప్రిల్ 24 : ఓటు ప్రజాస్వామ్యం కల్పించిన హక్కు అని, స్వేచ్ఛగా వినియోగించుకోవాలని జిల్లా నోడల్ అధికారి శ్రీధర్‌సుమన్ అన్నారు. జిల్లా కేంద్రంలో బుధవారం మున్సిపల్, మెప్మా సిబ్బంది ఓటు హక్కుపై చేపట్టిన అవగాహన ర్యాలీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వయోధికులు ఇంటి వద్దే ఓటు హక్కు పొందేలా సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. 18ఏండ్లు దాటిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకొని ఓటు వేయాలన్నారు. అనంతరం కళాజాత బృందం ఓటు హక్కు గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసీల్దార్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

బస్సుయాత్రను విజయవంతం చేయాలి

మాట్లాడుతున్న పీయూ బీఆర్ఎస్వీ కన్వీనర్ గడ్డం భరత్‌బాబు

పాలమూరు, ఏప్రిల్ 24 : ఉమ్మడి పాలమూరు జిల్లాలో గులాబీ పార్టీ అధినేత కేసీఆర్ బస్సుయాత్రలను విజయవంతం చేయాలని పీయూ బీఆర్ఎస్వీ కన్వీనర్ గడ్డం భరత్‌బాబు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని పాలమూరు విశ్వవిద్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 26న మహబూబ్‌నగర్‌లో సాయంత్రం 6గంటలకు, 27న నాగర్‌కర్నూల్‌లో బస్సు యాత్ర ఉంటుందన్నారు. పార్లమెంట్ అభ్యర్థులు మన్నె శ్రీనివాస్‌రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా నిర్వహిస్తున్న ప్రచారానికి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్వీ కో కన్వీనర్ మహేశ్, యూనివర్సిటీ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

తగ్గుతున్న ఉల్లి ధరలు

ఉల్లి టెండర్లు వేస్తున్న వ్యాపారులు

దేవరకద్ర, ఏప్రిల్ 24: దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం ఎక్కడ చూసినా ఉల్లి కుప్పలే కనిపించాయి. సీజన్ కావడంతో రైతులు ఉల్లిని పెద్ద ఎత్తున విక్రయించేందుకు తీసుకువచ్చారు. దాదాపు 467 క్వింటాళ్ల యార్డుకు చేరింది. స్థానిక వ్యాపారస్తులతో పాటు బయటి వ్యాపారస్తులు వేలంలో పాల్గొన్నారు. టెండర్లు నిర్వహించగా గతవారం కంటే ఈ వారం స్వల్పంగా ధర పెరిగి, క్వింటా గరిష్ఠంగా రూ.1,500 పలికింది, కనిష్ఠంగా